## మానవత్వం చాటుకున్న "ఆ నలుగురు"

## అనాథ యాచకురాలికి అంత్యక్రియలు

**పెన్ పవర్ బీరువా బాపట్ల ఆగస్టు 2:**

సమాజంలో ఎంతో కొంత ఇంకా మానవత్వం బ్రతికేవుంది అని నిరూపించుకున్నారు ఆ నలుగురు..అనాథ సేవమే కదా,యాచకులే కదా,దిక్కు లేని వారే కదా అని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సమాజంలో మేమున్నాం అంటూ ముందుకు వస్తున్నారు ఆ నలుగురు.బాపట్ల పట్టణంలోని మార్కెట్ సెంటర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఎన్నో ఏళ్లుగా యాచకత్వం చేసుకుంటూ బ్రిడ్జి కింద తల దాచుకుంటూ మరణించిన ఓ వృద్ధురాలిని మానవత్వంతో సీనియర్ జర్నలిస్ట్ బడుగు భరత్,మరో సహచర మీడియా మిత్రుడు చల్లా వెంకటేష్ ఆధ్వర్యంలో తమ మిత్ర బృందంతో కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో దేవర రాజేష్, దార్ల శ్రీను,స్వామియేల్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్

గుంటూరు | బాపట్ల | పల్నాడు


# రైతన్నల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం..

## జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 2:**

రైతు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం, రేపల్లె మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ 2025-26 మొదటి విడత పెట్టుబడి సాయం కార్యక్రమమునకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉద్యానవన శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సహజ సిద్ధంగా పండించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ను వారు సందర్శించారు. తదుపరి వారు అన్నదాత సుఖీభవ - పి ఎం కిసాన్ మొదటి విడత సాయం కార్యక్రమంను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగం వ్యవసాయ రంగమని ఆయన అన్నారు. ఎంతమంది జనాభా కలిగిన భూమాత అన్నం పెడుతుందని అన్నారు. అన్నం పెట్టే ప్రతి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందని అన్నారు. రైతుకు లాభం వచ్చినా, నష్టం వచ్చినా వ్యవసాయాన్ని మానుకోలేడని అన్నారు. రైతు అహర్నిశలు కష్టపడి ఆ ఒక్క కుటుంభానికే కాకుండా దేశ ప్రజలకు అన్నం పెడుతున్నాడని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈరోజు నుండి అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇచ్చే 2 వేల రూపాయలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 5 వేల రూపాయలు జత చేసి మొత్తం 7 వేలను రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుందని ఆయన తెలిపారు.ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్షల 85 వేల 8 వందల 38 మంది రైతులకు లబ్ది చేకూరనుందని,ఈ పథకం కోసం ఇప్పటికే 2 వేల 3 వందల 42 కోట్ల రూపాయాలను విడుదల చేయడమైనదని ఆయన తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయడం జరుగుతుందని, వ్యవసాయానికి నీరు అందించడమే కాకుండా, పొలాలలో ఎక్కువ నీటిని బయటికి పంపడం గాను ప్రభుత్వం డ్రైనేజీల మరమ్మత్తులకు 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. రైతుల వద్ద నుండి కొన్న పంటకు 48 గంటలలోపు నగదు వారి ఖాతాలో జమవుతుందని ఆయన తెలిపారు. 13 వేల 5 వందల కోట్ల రూపాయలు






రైతులకు ధాన్యం కొనుగోలు కింద డబ్బు చెల్లించడమైనదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ బకాయిలను కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1637 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు ఆలోచిస్తూ ఉన్నారని ఆయన అన్నారు. పొగాకు కొనుగోలులో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం 20 లక్షల క్వింటాళ్ల కొనుగోలుకు ప్రభుత్వం అంగీకరించిందని ఆయన తెలిపారు. మామిడి రైతుకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేజీకి 4 రూపాయలు అదనంగా చెల్లించిందని ఆయన తెలిపారు. రైతులు పురుగు మందుల పిచికారి కొరకు ప్రతి మండలానికి 2 డ్రోన్లను ఇవ్వడం జరిగిందని అని తెలిపారు.డ్రోన్ల కొనుగోలుకు 90% సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారికి 3,826 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047లో భాగంగా రైతుల సంక్షేమం కోసం పలు పథకాల అమలకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్లస్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ మాట్లాడుతూ, రైతు సోదరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రోజుకు 20 గంటలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతు కళ్ళల్లో ఆనందం చూడడం కోసం పలు పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ప్రకారం రైతులకు కొత్తగా పాసు పుస్తకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందని వారు అధికారులను కలిసి వాటిని పొందాలని ఆయన తెలిపారు. రేపల్లె నియోజకవర్గం లో ఎక్కువ మంది వ్యవసాయ కుటుంబాలు ఉన్నారని ఆయన తెలిపారు.రేపల్లె నియోజకవర్గం లో 28 వేల 634మంది రైతు కుటుంబలకు 18 కోట్ల 95 లక్షల రూపాయలు అన్నదాత సుఖీభవ- పి ఎం కిసాన్ పథకం కింద అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ పిక్స్ హామీలలో 3 హామీలు మహిళలకు సంబంధించినవని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ రైతు అన్నలకు, అక్కలకు చేసిన హామీ అని ఆయన తెలిపారు. మీరు కోరిన డబుల్ ఇంజన్ సర్కార్ దేశంలోనూ, రాష్ట్రంలోనూ పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు. మహిళలకు తల్లికి వందనం, పెన్షన్లు, రెండో విడత ఎల్పిజి సిలిండర్ పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశం మొత్తం మీద 10 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సొంత భూమి కలిగిన వారికి మాత్రమే కాకుండా, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ లకు కూడా ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతన్నలు,అక్కలు అన్నదాత సుఖీభవ అందకపోతే వారి వివరాలు రిజిస్ట్రేషన్ కోసం 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చును. అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఈరోజు నిజమైన రైతు పండగని, పెద్ద ఎత్తున ఈ పండగ వాతావరణం లో ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు మొదటి విడతలో భాగంగా 7 వేల రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్లలో జమైనట్లు వారి ఫోన్లకు మెసేజ్లు వస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు ఈ పథకం కింద అందుతుందని ఆయన అన్నారు. ఈ మొత్తం రైతులకు పెట్టుబడి సాయం కింద అక్కరకు వస్తుందని ఆయన అన్నారు. ఈ నగదును వ్యవసాయ ఖర్చుల కింద వాడుకోవచ్చు అన్నారు. విత్తనము నుండి విక్రయం వరకు ప్రభుత్వం రైతుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని జలాశయాలు నీటితో నిండుకుండలా ఉన్నాయి ఆయన తెలిపారు. ఆ నీటిని కాలువలకు, పంట కాలువలకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. వెల్లటూరు అక్విడెక్ట్ పనులకు శంకుస్థాపన చేసిన రోజు నుండి మూడు నెలల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పనులకు 11 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. ఈ పనులను పూర్తి చేసి ఖరీఫ్ లో 35 వేల ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బ్లాక్ బర్లీని కొనుగోలు చేసేవాళ్లు లేకపోవట వలన, రైతుల ఇబ్బందులను గమనించి బ్లాక్ బర్లీ కొనుగోలుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు కమిటీలు వేసి ప్రతి చివరి ఆకు వరకు కొనుగోలు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, సగటు రోజుకు 600 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన పొగాకు నిలువ చేయుటకు ప్రత్యేక గోదాములు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పంట కాలువలలోని గుర్రపుటెక్క, సుయాసులను తొలగించి ఖరీఫ్, రబీలో నీటిని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి,సకాలంలో వాటిని పూర్తి చేసి రైతులకు నీరు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద బాపట్ల జిల్లాలో లక్ష 60 వేల 441 రైతు కుటుంబాలకు మొదటి విడతగా 7 వేల రూపాయలకు పెట్టుబడి సాయం కింద 108 కోట్ల 47 లక్షల 5 వేల రూపాయల మెగా చిక్కును, అదేవిధంగా రేపల్లె నియోజకవర్గం లోని 28,634 రైతు కుటుంబాలకు మొదటి విడత పెట్టుబడి సాయం కింద 18 కోట్ల 95 లక్షల రూపాయల మెగా చెక్కును మరియు రైతు సంక్షేమంలో మన మంచి ప్రభుత్వం అనే కరపత్రాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రికి కొలుసు పాదసారథి, రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వర రావు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ బోగి బోయిన వెంకటేశ్వరరావు, రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి, రేపల్లె తహసీల్దార్ శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర్ రావు, రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒకప్పుడు ఎలా చేశాడో రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 2**

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మొదటిసారి మంత్రి అయ్యింది 2009లో. ఆ తొలి అటవీశాఖ మంత్రి పదవికి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో రాజీనామా చేశారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డికి ముందు ఎవరూ ఆయనను అంతగా పటిఎంచుకోలేదు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి సైతం తన 2004 మంత్రివర్గంలో ఈయనను తీసుకోలేదు. తనకు పోటీగా సీఎం కావాలని కుప్పం నుండి పాదయాత్ర చేస్తే, వై.ఎస్. రాజశేఖరరెడ్డి కక్ష గటిఎ పక్కన పెటిఎ, తన తొలి కేబినెట్లో చెంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. అంతేగానీ, వై.ఎస్. రాజశేఖరరెడ్డిని పెద్దిరెడ్డి ఏమీ చెప్పుతో కొటఎలేదు. రెండోసారి ఢిల్లీ వెళ్లి ఎవరికి సాఎంగ ప్రణామాలు చేసి వై.ఎస్. రాజశేఖరరెడ్డికి చెప్పించారో, అప్పుడు మొదటిసారి 2009లో మంత్రి అయ్యారు పెద్దిరెడ్డి. కానీ ఈయన ఆటలు సాగనివ్వకుండా, కిరణ్ కుమార్ రెడ్డిని ప్రోత్సహించారు వై.ఎస్. రాజశేఖరరెడ్డి.అసెంబ్లీలో చాలాసార్లు కొడుకు జగన్ను మంచి మార్గంలో పెంచమని వై.ఎస్. రాజశేఖరరెడ్డికి చంద్రబాబు పదేపదే సలహాలు ఇచ్చారు. వినకుండా ఎదురుదాడి చేయిస్తూ, కొడుకును కాపాడమని కిరణ్ కుమార్ రెడ్డితో వైఎస్సార్ మొరపెటుఎకు న్నారని కిరణ్ కుమార్ రెడ్డి స్వయంగా చెప్పారు. రోశయ్య కూడా వై.ఎస్. రాజశేఖరరెడ్డికి జగన్మోహన్ రెడ్డి నరకం చూపిస్తుండ డంతో బెంగళూరుకు తరిమేసినట్లుగా స్వయంగా





చెప్పేవారు. అంతేకానీ, వై.ఎస్. రాజశేఖరరెడ్డిని జగన్మోహన్ రెడ్డి చెప్పుతో కొటఎడం వల్ల కాదు. అలా రోశయ్య తన గురించి చెప్పేశారని ఆయన అంత్యక్రియలకు కూడా సీఎంగా వుండి కూడా కక్షతో వెళ్లని నైజం జగనుది. ఆఖరికి, వై.ఎస్. రాజశేఖరరెడ్డి సీఎం కాక ముందు పెద్దిరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు అపాయిం ట్మెంటుకు తిరిగేవారు. అదీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్థాయి.ఒక దశలో రాత్రి తాగి వచ్చి కిరణ్ కుమార్ రెడ్డి సీఎం కాక ముందే, ఆయన పాదాలు పటుఎకున్నారు.

ఉదయం లేచి వచ్చి, మరోసారి రాత్రి మద్యం మత్తులో పాదాలు పటుఎకున్నానని అనుకుంటారేమో, ఇప్పుడు కూడా పటుఎకుంటున్నా అంటూ కిరణ్ కుమార్ రెడ్డి పాదాలను కేవలం చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం పటుఎకున్నారు. ఈ విషయాలు కిరణ్ కుమార్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఇప్పటికే బీజేపీలో చేరేవాడు పెద్దిరెడ్డి. కిరణ్ కుమార్ అందులో వుండడంతో అక్కడ తలుపులు మూసుకొ న్నాయి. మొదటిసారిగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన ఘనుడు కూడా పెద్దిరెడ్డే. ఆయనకు ఆ పదవి ఇస్తారా అని సికె బాబు కోపంగా వున్నాడని తెలిసి గాంధీ రోడ్డులో ప్రమాణస్వీకారం చేసి హైరోడ్డు వైపు రావడానికి భయపడి ఆటే వెళ్లిపోయిన ధైర్యవంతుడు పెద్దిరెడ్డి. పెద్దిరెడ్డి మంత్రికాక ముందు చల్లా బాబు రెడ్డి వాళ్ల నాన్న ఇంటి దగ్గర పశువుల కొటఎంలో పెద్దిరెడ్డికి ఏమి జరిగిందో జగన్మోహన్ రెడ్డి కనుక్కొంటే ఆయన స్థాయి ఏమిటో అర్థం అవుతుందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కారంపూడి పట్టణ అధ్యక్షునిగా బొమ్మిన అల్లయ్య నియామకం

**పెన్ పవర్**
**కారంపూడి ఆగస్టు 2**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కారంపూడి పట్టణ అధ్యక్షునిగా బొమ్మిన. అల్లయ్య ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. బొమ్మిన. అల్లయ్య మొదటి నుంచి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియశిలక సభ్యునిగా పనిచేస్తూ కారంపూడి మండలంలో పార్టీలో మంచి నాయకునిగా ఎదిగారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు పొందారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా అయన సేవలను గుర్తించి గతంలో సొసైటీ చైర్మన్ గా తర్వాత ఎంపీటీసీగా గత స్థానిక సంస్థల ఎన్నికలలో అల్లయ్య సతీమణికి ఎంపీటీసీ పదవి మండల పరిషత్ వైస్ ఎంపీపిగా అనేక పదవులు కట్టబెట్టి పార్టీ మంచి గుర్తింపు ఇచ్చింది. పట్టణ అధ్యక్ష పదవి 2009 నుండి వరుసగా ఆయనకే ఇస్తూ పార్టీ కూడా ఆయనకు సమూచిత స్థానం కల్పించింది. కాపు సామజికవర్గానికి చెందిన బొమ్మిన. అల్లయ్య పార్టీలో సామాన్య కార్యకర్త నుండి కారంపూడి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నాయకుని స్థాయికి ఏదిగారని చెప్పవచ్చు. తన నియామకానికి సహకరించిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కి అయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అల్లయ్య నియామకం పట్ల వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ తదితర మండల వైసీపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# వి.ఐ.పి రోడ్డు అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 02**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళు తున్నదని, అభివృద్ధిలో భాగంగా నేడు వి.ఐ.పి రోడ్డు రహదారి అభివృద్ధికి రూ. 3కోట్లతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... గడిచిన 5 సంవత్సరాలుగా వైసిపి నేతలు ఈ రోడ్డు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదు. 21, 25 రెండు డివిజన్లలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనపడేలా మారుతుంది. ఇది ప్రజల సహకారంతోనే సాధ్యమైంది. ఇదే మన అభివృద్ధి దిశగా వేస్తున్న బలమైన అడుగు. అభివృద్ధిలో భాగంగా దాదాపు రూ. 2.91 కోట్లతో మూడు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణంను హైవే దాకా బిటి రోడ్డుగా విస్తరించటం అదేవిధముగా ఒక కాల్వ (డ్రైనేజీ) నిర్మాణం, దీని కోసం అదనంగా రూ. 50 లక్షలతో పనులు చేపట్టాము. గతంలో టెండర్ అనంతరం కొన్ని టెక్నికల్ ఇబ్బందుల వల్ల (కాంట్రాక్టర్ మార్పులు, పేపర్ వర్క్) కాలవ పనులు నిలిచిపోయాయి. ఇప్పుడు కొత్త టెండర్ ద్వారా అన్ని పనులూ తిరిగి ప్రారంభమయ్యాయి. గతంలో హైవే నుంచి హెవీ వెహికల్స్ ఇక్కడికి రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఈ రహదారిని డైవర్షన్ చేసి, వీటిని నియంత్రిం చేందుకు కృషి చేస్తాము. అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న మేయర్, అధికారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు.

# వేపకంపల్లి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు

### కనకదుర్గకు పార్టీ బిఫారమ్ అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 2**

వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉపఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నేపథ్యంలో వేపకంపల్లి ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు ను ఖరారు చేస్తూ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి శనివారం కనకదుర్గ శ్రీనివాసరావు లకు పార్టీ తరపున బిఫారమ్ అందజేశారు. అనంతరం కనకదుర్గ శ్రీనివాసలతో కలిసి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఎన్నికల అధికారికి బిఫారమ్ ను అందజేశారు. గతంలో ఎంపీటీసీ, వైస్ ఎంపీపి గా పనిచేసిన కోకా. అక్కమ్మ అనారోగ్య కారణంతో మృతి చెండటంతో ఇక్కడ ఎన్నిక అనివార్యం అయింది.

# టిడ్కో ప్లాట్లకు గాను 5052 ప్లాట్లు రిజిస్ట్రేషన్ -కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.02**



ఈ నెల 20వ తేదీలోపు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తైనవారు కేటాయించిన గృహాలలో నివాసం ఉండాలని, లేకుంటే కేటాయింపు రద్దు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అడవితక్కెల్లపాడు, వెంగళాయపాలెంలోని 7472 టిడ్కో ప్లాట్లకు గాను 5052 ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగిందని, వాటిలో కేవలం 1565 ప్లాట్లలోని నివాసం ఉంటున్నారన్నారు. లబ్దిదారులు తమకు కేటాయించిన ప్లాట్లలో తాము నివాసం ఉండకుండా ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని, అద్దెకు ఉంటున్నవారు అసాంఘీక కార్యక్రమాలు చేస్తూ చుట్టుపక్కల నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. అటువంటి ప్లాట్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ జరిగిన ప్లాట్ల లబ్దిదారులు తప్పనిసరిగా కేటాయించిన ప్లాట్లలో నివాసం ఉండాలన్నారు.

# చేసిన మంచి ప్రజలకు చెప్పండి..వారి మనసులు గెలవండి

### 2014-19లో ఏప్రభుత్వం చేయనంత అభివృద్ధిచేసి కూడా ఓడిపోవడమేంటి : ప్రత్తిపాటి

### ప్రజలకు మంచి చేస్తూ, ఓట్లు రాబట్టలేకపోవడం మన వైఫల్యం కాదా? : ప్రత్తిపాటి

### గ్రామ, మండల నాయకులు ఐక్యంగా వీడి పార్టీ గెలుపుకోసం పనిచేయాలి : ప్రత్తిపాటి.

### చంద్రబాబు అనుభవం, పనితీరు వల్లే, జగన్ ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రం ఏడాదిలోనే గాడిన పడింది : ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 02:**

చిలకలూరిపేట: గ్రామ, మండలస్థాయి నాయకత్వం పార్టీపట్ల నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నివర్గాల వారికి అందితే, ఏ ఎన్నికలో అయినా తెలుగుదేశం గెలుపు ఏకపక్షమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. వైసీపీ సానుభూతిపరుల ఇళ్లకు వెళ్లి, అర్హులైన వారికి పథకాలు అందిస్తే, వారుకూడా ఆలోచన చేస్తారని, తమ భవిష్యత్, రాష్ట్రం గురించి ఆలోచించేవారిలో తప్పక మార్పువస్తుందని ఆయన తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి సంక్రాంతి పాడు, గొరిజవోలు గ్రామాల్లో పర్యటించారు. సంక్రాంతి పాడు పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి, సామాజిక పింఛన్లు పంపిణీచేసి, ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు.

**ప్రజలకు మంచిచేయడమేకాదు.. ప్రచారం కూడా చేయాలి**

చేసిన ...చేయబోతున్న అభివృద్ధి, జరుగుతున్న మంచి గురించి ప్రజలకు చెప్పుకోలేకనే గత ఎన్నికలలో టీడీపీ ఓడిపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచి చేయడంతో పాటు, వారి మనసులు గెలిచేలా ప్రచారం కూడా చేయాలని ప్రత్తిపాటి పార్టీ శ్రేణులకు సూచించారు.

2014-19లో రాష్ట్రవ్యాప్తంగా పథకాలు, అభివృద్ధి ఎవరూ చేయనంతగా చేసి కూడా, ప్రజల్ని మనవైపు తిప్పుకోవడంలో విఫలమయ్యామంటే, ఎక్కడ లోపముందో అందరూ ఆలోచించాలన్నారు. గ్రామనాయకులు అభిప్రాయబేధాలతో పార్టీకి పడే ఓట్లను పోగొట్టవద్దని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు అనుభవం, ఆయన పనితీరు వల్లే రాష్ట్రం ఏడాదిలోనే గాడిన పడిందన్నారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం సరిచేయడం చంద్రబాబుకు తప్ప, మరెవరికీ సాధ్యం కాదన్నారు.

**నిన్న ఒక్కరోజు రూ.10కోట్లకు పైగా పింఛన్లు అందించాం.. నేడు రూ.15కోట్లకుపైగా అన్నదాతా సుఖీభవ సాయం అందిస్తున్నాం**

సంక్రాంతిపాడులో 800 ఇళ్లుంటే, 577 ఇళ్లలోని వారికి పింఛన్లు వస్తున్నాయని, ప్రతినెలా రూ.23.60లక్షలు అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. 1వ తేదీన ఒక్కరోజే నియోజకవర్గంలో రూ.10కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ జరిగిందన్న ప్రత్తిపాటి, నేడు అన్నదాతా సుఖీభవ కింద 22వేలకు పైగా రైతాంగానికి రూ.15కోట్లకు పైగా ఆర్థికసాయం అందనుందన్నారు. తల్లికి వందనం సాయం దాదాపు రూ.30కోట్లవరకు అందిందన్నారు. ఉచిత గ్యాస్, ఉఛిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి, రేషన్ పంపిణీ, ఉచిత ఇంటిస్థలాలు, ఇళ్ల నిర్మాణం, కొన్నివర్గాలకు ఉచిత విద్యుత్, రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు అందించడం వంటి మరెన్నో పథకాలతో చంద్రబాబుప్రభుత్వం సంక్షేమం అమల్లో దేశానికే దిక్సూచిగా నిలిచిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, అరె వెంకటేశ్వర్లు, మురుకోట్ల సాంబశివరావు, మామిల్లపల్లి పోతురాజు, పోపూరి మస్తానరావు, గుర్రం స్వాములు, వేముల నాగేశ్వరరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# అభివృద్ధి పై దృష్టి సారించండి

### కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఇంచార్జి గంటా అంజిబాబు




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 2:**

బాపట్ల నియోజకవర్గంలో రోజు రోజుకి అభివృద్ధి కుంటు పడుతూ ఉందని నియోజవర్గ ప్రజా ప్రతినిధులు,అధికారులు తక్షణమే స్పందించి అభివృధి పై దృష్టి సారించాలని బాపట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గంటా అంజి బాబు హితవుపలికారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద అనేక స్కాములు స్కీములు జరిగిందని ఆరోపణలు చేసే ప్రజలను నమ్మించారు ఈ కూటమి ప్రభుత్వం కి కూడా రాష్ట్రంలో ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి ఎలా చెప్పారో ,ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న చంద్రబాబు కూడా అలానే బుద్ధి చెబుతున్నారు బాపట్ల మెడికల్ కాలేజ్ ఏ విధంగా అభివృద్ధి చేయకుండా దాన్ని అనాధ లాగా వదిలేయటం దుర్మార్గం, అదేవిధంగా డి యం పల్లి వద్ద కళ్యాణమండపం కళ్యాణమండపం ఏ విధంగా అభివృద్ధి చేయడం లేదు , బాపట్ల టూరిజం అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అన్ని ప్రభుత్వాల మీద ఉన్నాయి ఈరోజు ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ అధికారులు ప్రజల్లోకి తీసుకెల్లి బాపట్ల ప్రాంతంలో మన ఊరు దాన్ని అభివృద్ధి చేసి అదే విధంగా గుంటూరు, హైదరాబాదు విజయవాడ , వారాంతరంలో సుఖాంతం పొందటానికి ఇక్కడ వస్తారు ప్రజలు ఈ ప్రాంతం అభివృద్ధి కనపడుతుంది కనీసం అమరావతి కేటాయించడం డబ్బుల్లో 1% కేటాయించిన మేము చెప్పిన ఈ పథకాలన్నీ ఈ మూడు ప్రాంతాల అభివృద్ధి ఇప్పటికే సంవత్సరం కాలం అయిపోయింది దయచేసి ఇ ప్పటికైనా ప్రజా సమస్యల మీద పోరాటం చేయండి ప్రజా సమస్యల మీద ఏమైనా సమస్యలను చెప్పిన వాళ్ళకి ఆ పనులు చేసి మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించుకోండి కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గంలో త్వరలో పర్యటన కమిటీలు కొత్త కమిటీలు కూడా నియమించడం జరుగుతుంది. షర్మిల నాయకత్వంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో, జెడి శీలం నాయకత్వంలో ముందుకు పోవడం జరుగుతుంది అని మనవి చేసుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్ ,జోగి సురేష్, దోనేపూడి రవిబాబు, శీలం సాగర్, మాజీ కౌన్సిలర్ బక్క రోశయ్య, చింతా బాబురావు, మేడి బోయిన గిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ర వ్యవసాయరంగ చరిత్రలో సరికొత్త సువర్ణాధ్యాయానికి కూటమి ప్రభుత్వం నాంది పలికింది

### ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**వేటపాలెం,పెన్ పవర్, ఆగస్ట్ 2**

అన్నదాత సుఖీభ'వ పథకాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శనివారం వేటపాలెం మండలం పాపాయపాలెంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని 7500 మంది రైతులకు మొదటి విడతగా రూ. 4.60 కోట్ల ఆర్థిక సాయం అందిందని ఆయన ఈ సందర్భంగా జరిగిన సభ'లో చెప్పారు. చంద్రబాబు ప్రభ'త్వం చెప్పింది చేస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి మరిన్ని పథకాలను కూడా అమలు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు,పాపాయిపాలెం సెక్రెటరీ పూర్ణ కుమారి,అగ్రికల్చర్ ఏవో సరిత మరియు అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కూటమి ప్రభుత్వం -రైతు సంక్షేమ ప్రభుత్వం

### నరసరావుపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ.14.30 కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ

### ఇస్సపాలెంలో చెక్కు పంపిణీ -చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్ట్ 2:**

రైతులు బాగుంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట మండలం ఇస్సాపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభ'లో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ముందుగా రైతులకు నరసరావుపేట నియోజకవర్గంలో విడుదలైన రూ. 14.30కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభ'త్వం రైతుల సంక్షేమం కోరుకునే ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడారు. రాష్ట్రఎవ్యాప్తంగా అన్నదాత సుఖీభ'వ పథకం కింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో డిబిటి (డైరెక్ఎ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతిలో నగదు జమ చేయబడిందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అన్నదాత సుఖీభ'వ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మొత్తం రూ. 14.30 కోట్ల నిధులను విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ నిధులను చెక్కుల రూపంలో అర్హులైన రైతులకు అందజేశారు. కేంద్ర మరియు రాష్ట్రఎ ప్రభ'త్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ పథకాల ద్వారా ఒక్కో రైతుకు రూ. 7,000 నగదు జమ చేయబడినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తంలో పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభ'త్వం రూ. 2,000 మరియు అన్నదాత సుఖీభ'వ పథకం కింద రాష్ట్రఎ ప్రభ'త్వం రూ. 5,000 అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభ'వ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభ'త్వం చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రవేశపెటిఎన ఒక ప్రధాన సంక్షేమ కార్యక్రమం అని అన్నారు. ఈ పథకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనతో అనుసంధానం చేయబడి, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ద్వారా వారి జీవనోపాధిని



మెరుగుపరచడం లక్ష్యంగా పెటుఎకుందన్నారు. ఈ నిధులు రైతులు ఖరీఫ్, రబీ పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పంటల సంరక్షణ ఖర్చులు మొదలైన వాటికి ఉపయోగపడతాయని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్రఎ ప్రభ'త్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక. వారి ఆర్థిక భ'రోసా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభ'త్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభ'వ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ నిధులు రైతులకు పెటుఎబడి సాయంగా ఉపయోగపడతాయి, అని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఈ పథకం కింద 20,425 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ చేయబడినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం రూ. 20,000 ను మూడు విడతలుగా సంవత్సరానికి రైతులకు అందజేయడం జరుగుతుందని, ఈ మొత్తంలో పీఎం కిసాన్ ద్వారా రూ. 6,000 మరియు అన్నదాత సుఖీభ'వ ద్వారా రూ. 14,000 రాష్ట్రఎ ప్రభ'త్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సమన్వయకర్త రంగిశెటిఎ రామకృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగసుఎ 2**

నరసరావుపేట ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు శనివారం ఇస్సపాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను పరిశీలించి, భ'క్తుల సౌకర్యాల గురించి అధికారులతో చర్చించారు.





# రాష్ట్రప్రగతికి అడ్డుపడుతూ...
# తప్పుడు మెయిల్స్ పెట్టేవారు ప్రజలకు అవసరమా?

రైతుల్ని ఏడిపించినందుకే జగన్ కు ప్రతిపక్షహోదా దక్కలేదు.

దుర్మార్గపు ఆలోచనలున్న నాయకుడు జగన్... ఆయనతో రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమే.


చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుంటే, ఇప్పటికీ తప్పుడు ప్రచారం చేసే జగన్ ను ఏంచేయాలో ప్రజలే చెప్పాలి.


సూపర్-6 అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచిపోతాడు.

మనం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే సమాజం జగన్ చెప్పే చెడునే నమ్ముతుంది.










**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 02:**

చిలకలూరిపేట: నేడు నియోజకవర్గంలోని 21,614 మంది రైతులకు అన్నదాతాసుఖీభవ కింద రూ.15.13కోట్లు అందించామని, కౌలురైతులు సహా ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. జగన్ రైతుభరోసా పేరుతో రైతుల్ని దగా చేశాడని, అరకొరగా కేవలం రూ.7,500లు మాత్రమే ఇచ్చాడని, మరోఏడాది రూ.6,500లతోనే సరిపెట్టాడన్నారు. కూటమిప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా రూ.14వేలు ఇస్తుందని, కేంద్రసాయం రూ.6వేలు కలిపి మొత్తం రూ.20వేలు మూడువిడతల్లో అందిస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండల కేంద్రంలో నేడు ప్రభుత్వం సగర్వంగా ప్రారంభించిన అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు చెక్కులు అందించిన ప్రత్తిపాటి అనంతరం వారితో కలిసి కాడెడ్లు, అరకలతో చేపట్టిన ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**పెట్టుబడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించాలి**

చంద్రబాబు రేయింబవళ్లు రాష్ట్రం కోసం శ్రమిస్తుంటే, పెట్టుబడులు, కంపెనీలు రాకూడదనే దురుద్దేశంతో తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్... వైసీపీ నేతలు తలకిందులుగా తపస్సు చేసినా.. తాననుకున్నది పూర్తిచేసేవరకు చంద్రబాబు విశ్రమించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. సూపర్-6 ఆఖరి పథకం అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచి పోవడం ఖాయమన్నారు. మంచి ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే సమాజం కూడా జగన్ చెప్పే చెడునే నమ్ముతుందన్నారు. దుర్మార్గపు ఆలోచనలుచేసే జగన్ వంటి వ్యక్తి రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమేనని ప్రత్తిపాటి తెలిపారు.

**వైసీపీ నాయకులు ఎవరూ ప్రజలకు అండగా నిలవలేదు**

కౌలురైతులకు ప్రభుత్వం త్వరలోనే గుర్తింపు కార్డులు అందించి, వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందించేలా చేస్తుందన్నారు. ముక్కూ ముఖం తెలియనివారిని తీసుకొచ్చి, వైసీపీ నియోజకవర్గంలో పోటీచేయిస్తోందని, వారంతా అడ్రస్ లేకుండా పోయారుతప్ప, ఎప్పుడూ ప్రజలకు అండగా నిలవలేదన్నారు. చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని మాత్రమే టీడీపీ ఆదరించి ప్రోత్సహిస్తోందన్నారు. మన గురించి, మన ప్రాంతం గురించి తెలియనివారిని గెలిపిస్తే, వారు స్వార్థం చూసుకుంటారు గానీ, ప్రజల గురించి పట్టించుకోరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టీడీపీ ప్రభుత్వాల్లో రాష్ట్రానికి మంచిపేరు ఉండేదని, జగన్ పాలనలో రాష్ట్ర పరువు, ప్రతిష్ఠలు పూర్తిగా మంటగలిశాయన్నారు.

**జగన్ తప్పుడు విధానాల వల్లే రైతులకు భూసమస్యలు**

జగన్ తప్పుడు నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్లే రైతాంగం ఇప్పటికీ భూసర్వే సమస్యలతో అధికారుల చుట్టూ తిరుగుతోందన్నారు. రైతుల ఉసురు తగిలే జగన్ 11 స్థానాలకు పరిమితమయ్యాడన్న ప్రత్తిపాటి. వ్యవసాయం గురించి అవగాహన లేనివారు రైతులకు మేలుచేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్లు తీసుకునే ప్రతి ఒక్కరూ ఓటేస్తే, కూటమిపార్టీలు భారీ విజయం సాధిస్తాయన్నారు. చంద్రబాబు వంటి సమర్థుడు ఉంటేనే రాష్ట్రానికి, తమకు మేలుజరుగుతుందని వైసీపీసానుభూతిపరులు కూడా ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ నెలాఖరుతో సూపర్ - 6 హామీలన్నీ చంద్రబాబు అమలుచేస్తాడని, మిగిలింది ఆడబిడ్డ నిధి ఒక్కటేనని అదికూడా త్వరలోనే అమలవుతుందన్నారు. చంద్రబాబు అందించే సంక్షేమపథకాలు చూడలేక, కడుపుమంటతో జగన్ రాష్ట్రం వదిలిపోవడం ఖాయమన్నారు. టీడీపీ నాయకత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పి, పార్టీపై, అధినాయకత్వంపై సదభిప్రాయం కలిగించాలన్నారు. నాయకుల్లో ఐక్యత లేకే గత ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓడిపోయామన్న ప్రత్తిపాటి, ఇప్పటికైనా క్షేత్రస్థాయి నాయకత్వం ప్రభుత్వ పనితీరుపై మౌత్ పబ్లిసిటీ ఉధృతం చేయాలన్నారు. అన్నదాతా సుఖీభవ కార్యక్రమానంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**– ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాగిత కోటేశ్వరరావు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 2:**

రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడమే అని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాగిత కోటేశ్వరరావు అన్నారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు, బహుజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శీలం రోజన్ బాబు ప్రభుత్వ వైద్యశాల నందు రక్త దానం చేశారు. రక్తదానం చేయడం వలన మరొకరికి నిండు ప్రాణాలు కాపాడిన వారమవుతామని ఇరువురికి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణ దానమని ప్రభుత్వ వైద్యశాల సామాజిక స్పృహ కలిగి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కువగా బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని పేద మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా వైద్య సేవలు అందించాలని సేవా దృక్పథంతో హాస్పటల్ నిర్వహణ చేపట్టాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మనం ఇచ్చే రక్తం చాలా ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా పేద గర్భిణీ స్త్రీలకు రోడ్డు యాక్సిడెంట్ అయినవారికి అత్యవసర పరిస్థితులలో రక్తం ఎక్కించుటకు మనం ఇచ్చే రక్తం చాలా ఉపయోగప డుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ సిద్ధార్థ వారి ఇరువురిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన శక్తిజిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్, ఉదయ్ కిరణ్,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభావ

**పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమం ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 2:**

బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభ'వ,పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ అన్నదాత సుఖీభ'వ పీఎం కిసాన్ పథకాన్ని ప్రకాశం జిల్లా దర్శిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభ'వ పథకాన్ని శనివారం నుండి అమలు చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు రైతులకు పెటుఎబడి సహాయం కింద ఏడాదికి రూ.20 వేలు కూటమి ప్రభు'త్వం అందిస్తుందన్నారు. మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ.2 వేలతోపాటు రాష్ట్ర ప్రభు'త్వం రూ.5 వేలు జత చేసి మొత్తం రూ.7 వేలను రైతుల ఖాతాల్లో వేశామన్నారు. బాపట్ల నియోజకవర్గంలో 18,385 మంది రైతులకు రూ.12.39 కోట్లు ఈ పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన పారీఎ టీడీపీ అని అందుకే పారీఎ జెండాలోనే నాగలి గుర్తు ఉంటుందన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ అందిస్తున్నాం, యంత్ర పరికరాలు సబ్సీడీతో ఇచ్చాం, రైతు రథాలను ఇచ్చాం, కానీ గత ప్రభు'త్వం వీటన్నింటినీ రద్దు చేసిందన్నారు. రైతులకు పెటుఎబడి సహాయం కింద రూ.12,500 ఇస్తామని చెప్పిన గత ప్రభు'త్వం కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చిందన్నారు. గత ప్రభు'త్వ కాలంలో ధాన్యం డబ్బులు కోసం రైతులు రొడ్డెక్కి ఉద్యమాలు చేయాల్సి వచ్చిందన్నారు. కానీ కూటమి ప్రభు'త్వం 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభు'త్వం బకాయి పెటిఎన రూ.1,674 కోట్లను కూడా చెల్లించిందన్నారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ వారికి రూ.3,826 కోట్లు రుణాలను కూటమి ప్రభు'త్వం మంజూరు చేసిందన్నారు. మామిడి, బర్లీ పొగాకు, కోకో, కొబ్బరి, పొగాకు, మిర్చి, టమాటో ఉత్పత్తుల ధరలు పడిపోయినప్పుడు రాష్ట్ర ప్రభు'త్వమే మార్కెట్లో జోక్యం చేసుకొని రైతులు నష్ట పోకుండా కూటమి ప్రభు'త్వం చర్యలు తీసుకుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను ఉపయోగించి రైతులకు ఖర్చు తగ్గించే పని చేస్తున్నామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూటమి ప్రభు'త్వం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి, బాపట్ల నియోజకవర్గ జనసేన పారీఎ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల పారీఎ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పారీఎ అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భ'ూపతిరావు, ఈస్ఎ బాపట్ల సోసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటీ కిశోర్ బాబు, అధికారులు రైతులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిడ్డకువ్యాధి నిరోధక శక్తి తల్లి పాల తోనే సిడిపిఓ ఝూన్సీ





**వేటపాలెం ,పెన్ పవర్, ఆగస్టు 2:**

బిడ్డ పుటిఎన గంటలోపు తల్లి పాలు ఇవ్వాలని, ఆ పాలలోవ్యాధి నిరోధక శక్తి ఉన్నదని సిడిపిఓ టి ఝూన్సీ అన్నారు. వేటపాలెం పటఎ బద్రుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎయిమ్స్ ఫర్ సేవ లో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను మండల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఝూన్సీ మాట్లాడుతూ ప్రసవించిన స్త్రీ గంటలోపు బిడ్డకు పాలిస్తే అది వెలకటఎలేని వ్యాధినిరోధక టీ కా అనీ ఆమె వెల్లడించారు. అంగనవాడి కార్యకర్తలు గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు గర్భవతులకు, బాలింతలకు, యువతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాలిచ్చిన తరువాత తల్లులు బిడ్డ కు తేనుపు వచ్చేవరకు భ'ుజంపై పెటుఎకుని లాలించాలని అన్నారు . పి హెచ్ సివైద్యులు స్వాతి కిరణ్ మాట్లాడుతూ పుటిఎన బిడ్డలకు క్రమం తప్పకుండా పౌషిఎకాహారం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి అన్నారు. బిడ్డలను లాలిస్తూ పాలిస్తూ ప్రేమను రంగరించి పెరుగుదలలో ముఖ్య భ'ూమిక పోషించాలని ఆకాంక్షించారు. పటఎభ'ద్రుల సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ తమ సంఘం ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి తోడ్పాటు నందిస్తామని అన్నారు. 9 ఏళ్ల పాటు పీహెచ్సీలో పౌషిఎకాహారం, సామూహిక సీమంతాలు చేసినట్లు వివరించారు. 16మంది బాలింతలకు బేబీ కిడ్స్, ఐదుగురికి సీమంతాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్యవంతమైన ముగ్గురుబిడ్డలను గుర్తించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాంఠశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జ పుష్పవల్లి, శేషమ్మ, సంఘం కార్యనిర్వహక కార్యదర్శి బటఎ మోహన్ రావు, వ్యవస్థాపక సభ'్యలు ప్రతి అనంతలక్ష్మి, నాగాంజనేయులు, శరత్ బాబు, వాసవి , వైద్య సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## తొలితరం తెలుగు కళామ్మతల్లి ముద్దు బిడ్డలలో శ్రీ బళ్ళారి రాఘవ ఒకరు

**ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఘనంగా బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 2**

తొలితరం తెలుగు కళామతల్లి ముద్దు బిడ్డలలో శ్రీ బళ్ళారి రాఘవ ఒకరు, వీరు అలనాటి ప్రఖ్యాత రంగస్థల, సినీ నటులే కాకుండా చాలామందికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు. నిజమైన నటుడికి భాషా బేధాలుండవు, అది ఏ భాషైనా కావచ్చు, నటించే పాత్ర ఏదైనా కావచ్చు, కేవలం తమ హావభావాలతోనే ప్రేక్షకుల మన్ననలను పొందిన నటులు అతి తక్కువ, అలా ప్రేక్షకుల మెప్పు పొంది నేటికీ ప్రజల మనసులో నిలిచిపోయిన మహానటుడు బళ్ళారి రాఘవ అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద కొనియాడారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శనివారం బళ్ళారి రాఘవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. వినోద గారు మాట్లాడుతూ శ్రీ రాఘవ 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా, తాడిపత్రిలో శేషమ్మ, నరసింహాచార్యులు అనే పుణ్య దంపతకులకు జన్మించారు.

**మహాత్మున్నే మైమరిపించారు...**

తన నటనా కౌశలత్వంతో మహాత్మున్నే మైమరిపించి రాఘవ మహారాజ్‌కు జై అనిపించుకున్న మహానటుడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అప్పటికప్పుడు అలవోకగా డైలాగులు చెప్పి ప్రేక్షకులను మైమరింపజేసే సహజ నటుడు బళ్లారి రాఘవ మన కర్నూలుకు సుపరిచితులే. మహాత్మా గాంధీ క్రమశిక్షణ గురించి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు బాగా తెలుసు. ప్రార్థనా సమయానికి బాపూజీ ఎంత ప్రాముఖ్యం ఇస్తారో కూడా తెలుసు. అయినా గాంధీజీతో పాటు నాటకాన్ని చూడాలని ఠాగూరు ముచ్చట పడ్డారట. ఆయన అభ్యర్థనను కాదనలేక ఎట్టకేలకు జాతిపిత ఆయన వెంట 'దీనబంధు కబీర్' నాటకాన్ని చూడడానికి వెళ్లారట. ముఖ్యంగా 'దీనబంధు కబీర్' నాటకంలో ప్రధాన పాత్రదారి నటన ఆయనను ఎంతగానో ఆకట్టుకుందట. పట్టరాని ఆనందంతో 'రాఘవ మహారాజ్‌కు జై' అని బాపూజీ నాటకశాలలోనే నినాదాలు చెయ్యడమే అందుకు ప్రబల నిదర్శనం అని కొనియాడారు. డాక్టర్ బ్లెస్సి సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ %ఇ% ఓ.ఎస్.ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, కె. సౌజన్య, డాక్టర్ ఈ. గౌతమి, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్ తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రేషన్‌షాపులు, రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీలు

### మూడు రేషన్‌షాపులు, ఒక రైస్ మిల్ పై చర్యలు



పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగసుఎ 2: పల్నాడు జిల్లా సంయుక్త కలెకఎర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల అధికారి ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, రెవిన్యూ ఇన్స్‌పెకఎర్లు బృందాలుగా ఏర్పడి ఆగస్ఎ 1, 2 తేదీలలో జిల్లాలోని పలు రేషన్ దుకాణాలు మరియు వినుకొండ ప్రాంతంలోని రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రొంపిచర్ల మండలంలోని 29వ షాపు, ఈపూరు మండలంలోని 11వ షాపు, బొల్లాపల్లిలోని రేమిడిచర్ల గ్రామంలో ఉన్న చౌక ధరల దుకాణం (షాపు నంబరు: 38)లలో నిత్యావసర సరుకుల సరఫరాలో తీవ్ర వ్యత్యాసాలు గుర్తించబడ్డాయి. అలాగే వినుకొండలోని సాయి బాలాజీ రైస్ మిల్లులో 45.50 క్వింటాళ్ళ పి.డి.యస్. బియ్యం ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేకుండా నిల్వ చేయబడినటుఎ వెల్లడైంది. దీంతో సంబంధిత షాపులు మరియు రైస్ మిల్‌పై వెంటనే చర్యలు తీసుకుని 6%జు% సెక్షన్ కింద కేసులు నమోదు చేసి, ఆ నిల్వలను సీజ్ చేయడం జరిగింది.

జిల్లా ప్రజల న్యాయమైన హక్కులను కాపాడేందుకు మరియు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు స్పషఎం చేశారు. ఈ తరహా తనిఖీలు కొనసాగనున్నాయని తెలిపారు.

## స్నేహం ఎంతో మధురం భావం




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 2:**

స్నేహం ఎంతో మధురమైనదని అటువంటి స్నేహానికి విలువ కట్టలేని అభిమానమైన ఆప్యాయతలు కలిగి ఉంటాయని భాష్యం స్కూల్ గుంటూరు జోనల్ అధికారి హృదయరాజు అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాపట్ల పట్టణంలోని భాష్యం పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల చేత ఘనంగా స్నేహితుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హృదయ రాజు మాట్లాడుతూ చిన్న పిల్లలకు స్నేహం అనే గొప్ప పరిచయాన్ని చిన్ననాటి నుంచే వివరిస్తే వారి జీవితాంతం స్నేహమనే గొప్ప విషయాన్ని గుర్తుంచుకొని ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ స్నేహాల విలువను పెంచుతారన్నారు. స్నేహం అనే పేరులోనే సహాయం చేసే మానవతా విలువలు కూడిన పదాలు ఉన్నాయని అటువంటి విలువ కట్టలేని స్నేహాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు స్నేహితులకు గ్రీటింగ్ కార్డులను ఒకరికొకరు అందిపుచ్చుకొని ఫ్రెండ్షిప్ బ్యాండ్లను స్నేహితుల చేతులకు కట్టి వారి స్నేహ భావాన్ని పంచుకున్నారు. భాషా స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటపాటల పోటీలు నిర్వహించి వారిలో ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ జి కృష్ణారెడ్డి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులతో పాటు,ఇన్చార్జి స్వాతి ఉన్నారు.



# విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ఆపాలి

## ప్రమాదకర స్మార్ మీటర్లు రద్దు చేయాలి

**చీరాల, పెన్ పవర్ ఆగస్ట్ 2**

కరెంట్ స్మార్ఎ మీటర్లను బిగించుటను వ్యతిరేకిస్తూ, పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూ ఆఫ్ ఛార్జీలు రద్దు చేయాలని చీరాల ముత్యాల పేటలో ఉన్నటువంటి సీనియార్ సిటిజన్ ఆఫీస్ లో వామపక్షాలు, రాజకీయ పారీఎలు, ప్రజా సంఘాలు పాల్గొని బలహీనవర్గాల సమాఖ్య రాష్ఎ ప్రధాన కార్యదర్శి గోసాల ఆశీర్వాదం,ఏఐటీయూసీ చీరాల కార్యదర్శి బాసి పైడియ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ స్మార్ఎ మీటర్లు బిగించాలని చెప్పేసి ఆనాటి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ఎ మీటర్లు పద్ధతిలో ఆనాడు ఉన్నటువంటి ప్రతిపక్షం ఈనాడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం స్మార్ఎ మీటర్లు బిగిస్తే వెంటనే పగలగొటఎండి మేము ఉన్నాం అని చెప్పేసి ఆనాడు ప్రజలకు అభయం ఇచ్చినటువంటి తెలుగుదేశం ఈనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవే స్మార్ఎ మీటర్లను బిగించండి అని చెప్పటం దుర్మార్గం మాటతప్పం మడం తిప్పుమని చెప్పి అబద్ధం చెప్పటం ఒక కూటమి ప్రభుత్వంకే దక్కిందని అన్నారు. స్మార్ఎ మీటర్ వల్ల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, గుడిసెల్లో ఉండే పేద ప్రజలు ఎక్కడో పని చేసుకుంటున్నారు వారికి రీఛార్జ్ అయిపోతే అవగాహన లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,ఇప్పుడు ఉన్నటువంటి మీటర్లు వెయ్యి రూపాయలు కరెంట్ బిల్లు వస్తే స్మార్ఎ మీటర్లు పదింతల ఎక్కువగా కరెంట్ బిల్లు వస్తుందని కమ్యూనిసుఎలు, ప్రజా సంఘాలు ప్రజలకు తెలియజేయడం వల్ల దీని ప్రజలందరూ గమనించి స్మార్ఎ మీటర్లను ఉన్నవాళ్లు తీసేసి పాత మీటర్లనే బిగించిన సందర్భాలు ఉన్నాయని,





విద్యుత్ శాఖ మంత్రులు ఇంటి యజమానులకు ఇషఎం ఉంటేనే స్మార్ఎ మీటర్లు బిగించమన్నా ఇక్కడ ఉన్నటువంటి అధికారులు అవేమీ లెక్క చేయకుండా స్మార్ఎ మీటర్లు బిగిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ ఎసీఎ మైనారిటీ బలహీన వర్గాల పేద ప్రజలను బెదిరించి మరి స్మార్ఎ మీటర్లను బిగిస్తున్నారని ఇది దుర్మార్గమని అన్నారు. 5 న జరిగే స్మార్ఎ మీటర్లకు వ్యతిరేకంగా, పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలని చేస్తున్న ధర్నాకు ప్రజలు వేలమంది పాల్గొని ఇలాంటి ప్రభుత్వం చేసే మోసాలను ఎండ కటాఎలని కోరుతున్నానని అన్నారు. బలహీన వర్గాల సమాక్య రాష్ఎ ప్రధాన కార్యదర్శి గోసాల ఆశీర్వాదం మాట్లాడుతూ స్మార్ఎ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు పు. ఆదాని కంపెనీ రాష్ఎంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి, కొత్త స్మార్ఎ మీటర్లు బిగిస్తున్నదని, ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు, విధానం మార్పు అని అన్నారు. ఎరుకుల హక్కుల నాయకులు ధర్మ మోహన్ కుమార్ మాట్లాడుతూ చిన్న మధ్య తరగతి వ్యాపారులు పరిశ్రమలు దెబ్బతింటున్నాయని, మూతపడుతున్నాయని, ఉపాధి కోల్పోతున్నారని, అభివృద్ధి కుంటూ బడుతున్నదని అన్నారు.సిఐటియు పటఎణ కార్యదర్శి ఎం వసంతరావు మాట్లాడుతూ 1,750 కోట్లు లంచాలు ఇచ్చి ఈ ఒప్పందం చేసుకున్నారని అమెరికా కోరుఎలో సాక్షోజారాలతో కేసు నమోదయింది, ఈ ఒప్పందం తప్పని నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నాడు హైకోరుఎలో కేసు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య నాయకులు మాచర్ల మోహన్ రావు, సిపిఐ సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు,మాజీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, సిపిఐ చీరాల నియోజకవర్గ కార్యదర్శి ప్రకాష్ బాబు, సిపిఐ(ఎం) చీరాల డివిజన్ కార్యదర్శి బాబురావు,మని బాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ లేకుండా ట్రాఫిక్ కి అంతరాయం కల్గించే హోటల్స్, రెస్టారెంట్లు, టీ, టిఫిన్ స్టాల్స్ పై కఠినమైన చర్యలు. కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.02**

శ్రీకృష్ణదేవరాయ నగర్, భాగ్యనగర్, తుఫాన్ నగర్, పెద్ద పలకలూరు తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్యం, ఖాళీ స్థలాల్లో బోర్డ్ లు, ఇంటి పన్నులు అంశాలపై అధికారులకు తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేసి, గుజ్జనగుండ్ల సెంటర్ లో రోడ్ నే పార్కింగ్ ప్రాంతంగా వినియోగిస్తున్న రవి క్రేజీ ఫుడ్స్ ని సీజ్ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో శంకర్ విలాస్ వంతెన నిర్మాణ పనుల వలన ట్రాఫిక్ సమస్య రాకుండా ఇప్పటికే రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు చేపట్టామన్నారు. గుజ్జనగుండ్ల సెంటర్ లోని రవి క్రేజీ ఫుడ్స్ నిర్వహకులకు గతంలోనే పలుమార్లు ట్రాఫిక్ సమస్య లేకుండా హోటల్ కి వచ్చే వారి వాహనాలు పెట్టుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించామని, అయినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ట్రాఫిక్ సమస్యల వలన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కల్గించే సదరు హోటల్ ని తక్షణం సీజ్ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించగా, వారు సీజ్ చేశారు. అనంతరం స్తంభాల గరువు, భాగ్య నగర్, తుఫాన్ నగర్ లలో పర్యటించి, ఆయా ప్రాంతాల్లో ఇళ్ల యజమానులు ఆస్తి, నీటి పన్ను చెల్లించడం లేదని గుర్తించి, జిఎంసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే లక్ష్యం కృషి చేస్తున్నందున పన్నులు సకాలంలో చెల్లించాలని, లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పెద్దపలకలూరులో ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాల్లో వర్షం, మురుగునీరు నిలిచి దోమలతో ఇబ్బంది పడుతున్నామని ప్రజల ఫిర్యాదు మేరకు ఆయా స్థల యజమానులకు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, స్పందించని వారి స్థలాల్లో జిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విన్నూత పద్ధతిలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**వేటపాలెం,పెన్ పవర్,ఆగసుఎ 03**

వేటపాలెం మండలంలోని రౌడీషీటర్లకు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు,ఎస్సై జనార్ధన్ లు శనివారం వినూత్న రీతిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సాధారణ శైలికి భిన్నంగా రౌడీ షీటర్లను వేటపాలెం లో వందేళ్ళ చరిత్ర కలిగిన లైబ్రరీకి తీసుకువెళ్లి అహింసా వాది మహాత్మా గాంధీ అక్కడ వదిలి వెళ్ళిన వూత కర్రను చూపారు.రౌడీ షీటర్లు తమ జీవనశైలిని మార్చుకొని,తమ పిల్లలను ఇలాంటి లైబ్రరీకి పంపి ప్రయోజకులను చేయాలని సూచించారు.





## చెడు నడత కలిగిన వ్యక్తులలో మార్పు తీసుకువచ్చేందుకు

# వినూత్న మార్గంలో కౌన్సిలింగ్ నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీసులు

**సరికొత్త పద్ధతిని ఆవిష్కరించిన చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెకఎర్ పి.శేషగిరిరావు.**

**చెడు నడత కలిగిన వ్యక్తులతో వేటపాలెం లైబ్రరీని సందర్శించిన చీరాల రూరల్ సీఐ, వేటపాలెం ఎస్సై జనార్ధన్.**

**లైబ్రరీ చరిత్ర, మహానుభావుల జీవిత గాథల గురించి వివరించిన వైనం.**

**వినూత్న విధానమును అవలంబిస్తున్న చీరాల రూరల్ సీఐ, వేటపాలెం ఎస్సై లను ప్రశంసించిన జిల్లా ఎస్పీ తూర్ డూడి ఐపీఎస్**

**వేటపాలెం,పెన్ పవర్, ఆగస్టు.02**

పోలీసులు నేరస్తులకు శిక్షలు పడేట్లు చేయడమే కాకుండా మరల వారు ఎటువంటి నేరం చేయకుండా మార్పు తీసుకు వచ్చేందుకు చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెకఎర్ పి.శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై జనార్ధన్ వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ తూర్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డిఎస్పి మోయిన్ సూచనలతో శనివారం వేటపాలెం మండలంలోని చెడు నడత కలిగిన వ్యక్తులకు వినూత్న రీతిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. చారిత్రాత్మకంగా అత్యంత ప్రాచుర్యం పొందిన వేటపాలెం గ్రామంలోని గ్రంథాలయాన్ని చెడు నడత కలిగిన వ్యక్తులతో కలిసి చీరాల రూరల్ సీఐ, వేటపాలెం ఎస్సైలు సందర్శించినారు. గ్రంథాలయంలో భద్రపరచిన గాంధీజీ చేతి కర్ర, ఇతర మహానుభావుల వస్తువులను చూపిస్తూ వారి చరిత్ర గురించి వివరించారు. సమాజంలో మంచి పేరు తెచ్చుకోవడానికి వారి బిడ్డలను ఏ విధంగా అత్యుత్తమ విలువలతో పెంచాలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెకఎర్ శేషగిరిరావు మాట్లాడుతూ పోలీసులంటే కఠిఎనంగా వ్యవహరిస్తారనే భావం ప్రజల్లో ఉన్నదన్నారు. ఇది కేవలం నేరస్తులకు శిక్ష పడటానికి వారిలో సత్ప్రవర్తన తీసుకురావడానికే అవలంబిస్తామన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులలో నేర ప్రవృత్తి విడనాడి సమాజంలో సత్ప్రవర్తనతో మెలిగే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ తూర్ డూడి ఐపీఎస్ ఇచ్చిన సూచనల మేరకు ఎప్పటిలాగా కాకుండా వినూత్నంగా ఆలోచించి వేటపాలెం మండలంలోని చెడు నడత కలిగిన వ్యక్తులను ప్రాచీన చరిత్ర కలిగిన గ్రంథాలయంకు తీసుకువచ్చి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. గ్రంథాలయం యొక్క ప్రాచీన చరిత్ర, గ్రంథాలయ నిర్వాహకులు అందించే సదుపాయాల గురించి వివరించామన్నారు. ఈ సదుపాయాలు ఉపయోగించుకుని ఎంతమంది సైనికులు గొప్పవారయ్యారు అనే విషయాల గురించి ఈ గ్రంథాలయం రాబోయే తరాలకు ఎలా ఉపయోగపడుతుంది అనే విషయాల గురించి, గ్రంథాలయ నేపథ్యం గురించి వారికి వివరించడం ద్వారా వారిలో మంచి ఆలోచనలు రేకెత్తి వారు సత్ప్రవర్తనతో మెరగడమే కాకుండా వారి పిల్లలకు కూడా మార్గదర్శకులు అవుతారనే ఈ చిరు ప్రయత్నం చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ తూర్ డూడి ఐపీఎస్ చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై జనార్దన్ లను ఈ సందర్భంగా అభినందించారు. నేరాలు చేస్తూ శిక్షలు అనుభవించడం వలన సమాజంలో చెడ్డ పేరు వస్తుందని, తద్వారా వారి కానీ వారి కుటుంబ సభ్యులకు సమాజంలో విలువ ఉండదన్నారు. తెలిసో తెలియకో, క్షణికావేశంలో నేరాలు చేసిన వారు ఇకనైనా నేర ప్రవృత్తిని విడనాడి వారి పిల్లలకు మార్గదర్శకంగా ఉండి ఇటువంటి గ్రంథాలయాలలో ఉన్న సదుపాయం ఉపయోగించుకోవాలన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తుల పిల్లలు ఏదైనా పోటీ పరీక్షలకు గాని నైపుణ్య విద్యను గాని అభ్యసిస్తున్నట్లయితే పోలీస్ శాఖ తరపున వారిని ప్రోత్సహిస్తామన్నారు. ఇటీవల ఆ లైబ్రరీలో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ పోటీ పరీక్షలు రాసిన ముగ్గురు అభ్యర్థులు ఇటీవల విడుదల చేసిన కానిసేఎబుల్ పరీక్షల్లో ఉత్తీర్ణులై కానిసేఎబుల్ గా ఎంపికైనారని తెలిపారు.



